05ATP09_05ATP09.qxd 10-02-2025 PM 11:32 Page 1



## విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి

- ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి




విద్యార్థికి ఆల్‌బెండజోల్ మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని ప్రకాశం ఉన్నత పాఠశాలలోని విద్యార్థులను నులిపురుగు నివారణ మాత్రలను ఆయన అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే జె.సి మాట్లాడుతూ నులిపురుగుల వల్ల రోగ నిరోధకశక్తి తగ్గిపోతుందని, పిల్లలు అనారోగ్యానికి గురికాకుండా తప్పకుండా మాత్రలను అందించాలన్నారు. విద్యార్థులు పరిశుభ్రతపై అవగాహన కలిగి వుండాలన్నారు. ఆహారం తీసుకునే ముందు చేతులను శుభ్రం చేసుకుని భుజించాలన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగరాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు, కౌన్సిలర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

- తాడిపత్రి పట్టణ సిఐ సాయిప్రసాద్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



హాజరైన విద్యార్థులు➤

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా వుండాలని తాడిపత్రి పట్టణ సిఐ సాయిప్రసాద్ విద్యార్థులకు సూచించారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు సర్ సివిరామన్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ డిజిటల్ అరెస్ట్, ఫేక్‌లోన్ యాప్స్, ఏపికె ఫైల్ లింక్స్, షేర్‌మార్కెట్ మోసాలు, కొరియర్ ఫ్రాడ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా వచ్చే వీడియోకాల్స్, ఆర్థిక నేరాలు, తదితర వాటి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా వుండేందుకు గాను ప్రజలను సైబర్ క్రైమ్ బారినపడకుండా వుండేందుకు గాను సైబర్ వాలంటీర్లుగా రిజిస్టర్ ఏ విధంగా చేసుకోవాలన్న విషయాన్ని ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు వివరించి సైబర్ క్రైమ్ వాలంటీర్‌గా జాయిన్ కావాలని వారికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బివి భాస్కర్‌రెడ్డి,నప్రిన్సిపాల్ ఇందూధర్‌రెడ్డి, హెచ్‌ఒడిలు అమర్నాథ్‌రెడ్డి, రామిరెడ్డి, నాగేంద్ర, రవికిరణ్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**యాడికి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో సోమవారం ఏఎస్ఐ వెంకటేష్ సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రస్తుత సమాజంలో ఎదుర్కొంటున్న సైబర్ నేరాలైన డిజిటల్ అరెస్ట్, ఫేక్‌లోన్ యాప్స్, ఏపికె ఫైల్ లింక్స్, షేర్‌మార్కెట్ మోసాలు, కొరియర్ ఫ్రాడ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా వచ్చే వీడియోకాల్స్, ఆర్థిక నేరాలు, తదితర వాటి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా వుండేందుకు ప్రజలను చైతన్యవంతులను చేయడానికి సైబర్ వాలంటీర్లుగా రిజిస్టర్ చేసుకోవాలన్నారు. సైబర్ వాలంటీరుగా చేరే విధానం గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ కవచాలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామి సోమవారం పంచముఖ కవచాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మాఘ మాసం రెండవ సోమవారం పురస్క రించుకుని ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్య శర్మ, గిరిశర్మలు పంచామృతా భిషేకాలు నిర్వహించి స్వామివారిని బిల్వపత్రాలతో పాటు వివిధ రకాల పూలమాలలతో, పంచముఖం కవచంతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, కమిటీ సభ్యులు పరిశె చంద్రశేఖర్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో జింక మృతి

**యాడికి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామం ఆదర్శ పాఠశాల సమీపంలో సోమవారం రైతు పొలాల్లో అనుమానాస్పదస్థితిలో జింక మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి అనంతరం ఖననం చేసినట్లు అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు. కాగా జింక మృతికి గత కారణాలు తెలియాల్సి వుంది.



అనుమానాస్పద స్థితిలో మృతి ◄ చెందిన జింక

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను విడుదల చేసిన ఎమ్మెల్యే, చైర్మన్



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జెసి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రినబ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను సోమవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిలు తమ నివాసంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికలను ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డికి అందచేసి ఉత్సవాలకు హాజరు కావాలని ప్రత్యేకంగా వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సూర్యముని, చంద్రశేఖర్‌నాయుడు, ఆలయ అర్చకులు శంకరయ్య శర్మ, గిరిశర్మ, రవిశర్మ, ఆలయ సిబ్బంది విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## అశ్వత్థం హుండీ లెక్కింపు

**పెద్దపప్పూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



హుండీ లెక్కింపు నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని చిన్న పప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం అశ్వత్థం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రెండవ ఆదివారం తిరుణాల సంద ర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీలను సోమవారం లెక్కించారు. ఇందులో తాత్కాలిక హుండీల ద్వారా 6,14,898 రూపాయాలు రాగా శాశ్వత హుండీల ద్వారా 3.96,817 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఇఒ సుబ్రమణ్యం తెలిపారు. ఈ కార్య క్రమంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఎం.వన్నూరుస్వామి, మాజీ ఎంపిటిసి గార్లదిన్నె బిసి రామకృష్ణారెడ్డి, చిన్నపప్పూరు బి.కమలాకర్‌రెడ్డి, బి.శివశంకర్ రెడ్డి, తాడిపత్రికి చెందిన బ్యాంక్ ఆఫ్ బరోడా వారు, భక్తులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన వైకాపా నాయకులు

**యాడికి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న వైకాపా కన్వీనర్ సంజీవరాయుడు

మండలంలోని నిట్టూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రామాంజనే యులు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలి సిందే. సోమవారం మండ ల కన్వీనర్ సంజీవ రాయుడు, మాజీ జెడ్‌పి టిసి వెంకటరామిరెడ్డి, నగ రూరు సర్పంచు రుక్మాం గదరెడ్డి, తదితరులు రామాంజనేయులు మృత దేహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు. పార్టీ కోసం రామాంజనేయులు ఎనలేని కృషి చేశారని, ఆయన సేవలు మరువలేనివని తమ పార్టీ ఒక బలమైన నాయ కుడిని కోల్పోయిందని మండల కన్వీనర్ సంజీవరాయుడు తెలిపారు.

## సిపిఐ ఆధ్వర్యంలో అర్జీల కార్యక్రమం



అర్జీలను రాస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని 11వవార్డులో సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం అర్జీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలం పట్టణంలో రెండు సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని సిపిఐ పార్టీ సమితి ద్వారా అర్జీలు వ్రాస్తున్నట్లు సిపిఐ పట్టణ సమితి సభ్యులు చిరంజీవియాదవ్, శ్రీరాములు, రామాంజి, నాగేంద్ర, నాగార్జున, రత్నమయ్య, అబ్రహం, శీనా, షెక్షావలి, తదితరులు పేర్కొన్నారు.

## భక్తులకు అన్నదాన కార్యక్రమం



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**పుట్లూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 69 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, నగరూరు లక్ష్మీరంగయ్య, భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## ర్యాలీని విజయవంతం చేయండి

**పుట్లూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించనున్న ర్యాలీని విజయవంతం చేయాలని మండల సీనియర్ నాయకులు విష్ణునారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి శైలజానాథ్ ఇటీవల వైసిపిలో చేరిన తరువాత మొదటిసారిగా అనంతపురంకు వస్తున్న సందర్భంగా ఈ ర్యాలీని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ ర్యాలీ బుధవారం ఉదయం 10.30 గంటలకు ఇంటి వద్ద నుండి ప్రారంభమై భారీ జనసందోహంతో వైసిపి కార్యాలయానికి చేరుకోవడం జరుగుతుందన్నారు. కావునా పుట్లూరు మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిచ్చి ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రెస్ క్లబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

- ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి సహకారం అందిస్తాం
- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



ప్రెస్ క్లబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 10, ప్రభాత్తవార్త**

మండల కేంద్రమైన ఓడి చెరువులో ప్రారంభించిన ప్రెస్ క్లబ్ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని మాజీ మంత్రి పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ రఘునాథరెడ్డి హామీ ఇచ్చారు. ఓడి చెరువులో హిందూపురంకదిరి ప్రధాన రహదారి హెచ్పీ గ్యాస్ పక్కన ప్రెస్ క్లబ్ సోమవారం ప్రారంభోత్సవం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పల్లె రఘునాథ్ రెడ్డిలు హాజరయ్యారు. ఎమ్మెల్యే సింధూర రెడ్డి ప్రెస్ క్లబ్ ను ప్రారంభం చేశారు. అనంతరం పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ... నా రాజకీయ అభివృద్ధికి ప్రారంభం నుంచి ఇప్పటివరకు జర్నలిస్టు మిత్రులు ఎంతో సహకరించారన్నారు. వారికి ఈ సందర్భంగా అభినందించారు. అలాగే స్థానికంగా ప్రారంభించిన ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన వంతు కృషిగా వారికి ఎలాంటి సహాయ సహకారాలు అందించేందుకు అయినా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అలాగే ఇంటి స్థలాలు లేని విలేకరులకు ఇంటి పట్టాలు అందించేందుకు అలాగే గృహ నిర్మాణం చేపట్టేందుకు సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వక్ బోర్డ్ డైరెక్టర్ అల్లా బకాష్,మాజీ కో ఆప్షన్ సభ్యులు నిజాం, తెలుగు యువత అధ్యక్షులు ఓబుల్ రెడ్డి తో పాటు మహిళా నాయకులు జ్యోతి అఖిల తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ హాస్టల్ మరల ప్రారంభించాలి

ఎమ్మెల్యేకి వినతి పత్రం

**తనకల్లు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**



ఎస్సీ,ఎస్టీ హాస్టల్ గురించి ఎమ్మెల్యేతో చర్చించిన రాంప్రసాద్‌నాయక్

ఆర్ అండ్ బి బంగ్లా నందు ప్రజా దర్బార్ సందర్భంగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ బి.రాంప్రసాద్ నాయక్ మాట్లాడుతూ తనకల్లు మండల ఎస్సీ ఎస్టీ గిరిజనుల ఎక్కువగా ఉన్నారని ఆ మండలంలో హాస్టల్ లేకపోవడం చాలా ఇబ్బందిగా ఉందని ఆయన అన్నారు. అంతేకాకుండా ఎస్టీ హాస్టల్ బిల్డింగ్ బాగాలేదని 10 సంవత్సరాలు హాస్టల్లో మూసేశారు విద్యార్థి భవిష్యత్తు ఆలోచించి కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ వెంటనే స్పందించి కలెక్టర్ ఫైల్ పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగినది, వెంటనే పునరుద్ద చేస్తామని అధికార స్పందించి న్యాయం చేస్తామని చెప్పడం జరిగినది.

## అంగన్వాడీ కేంద్రం వద్ద మురికి నీళ్లను, అపరిశుభ్రతను తొలగించండి



మురికి నీళ్లను చూపుతున్న దృశ్యం

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లా ఎన్‌పికుంట మండలం, గౌకనపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద అపరిశుభ్రంగా ఉందని, అంగన్‌వాడీ కేంద్రం పక్కనే మురికి నీళ్లు నిల్వ ఉండడంతో పాములు, దోమలు లాంటి క్రిమి కీటకాలు వస్తున్నాయని, చిన్న పిల్లలకు ఏదైనా జరగరానిది జరిగితే ఎలా అని అంగన్‌వాడీ విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యంతరం చెప్పడంతో బిజెపి నాయకులు కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సమీవుల్లా, షేక్ మహబూబ్ బాషా, ఎం.షమీవుల్లా తదితరులు పరిశీలించి ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## రెడ్డి కమ్యూనిటికి మండల అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి

**తనకల్లు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



గోవర్ధన్‌రెడ్డి

మండల పరిధిలోని ఎర్రచెరువుపల్లి గ్రామానికి చెందిన శివారెడ్డి కుమారుడు గోవర్ధన్‌రెడ్డి సోమవారం రెడ్డి కమ్యూనిటికి మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి కమ్యూనిటి డెవలప్మెంట్ అధ్యక్షుడు ఎరపరెడ్డి, సురేందర్‌రెడ్డి నాపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ఆయనకు ధన్యవాధాలు తెలుపుతున్నామన్నారు. అంతేకాకుండా నాపై నమ్మకం ఉంచినందుకు ప్రతి ఒక్క రెడ్డి కూమ్యునిటికి తోడుగా ఉంటానని, నా కర్తవ్యాన్ని నేను నెరవేరుస్తానని ఆయన పేర్కొన్నారు.

## శ్రీ చక్రభీమలింగేశ్వరునికి ప్రత్యేకపూజలు

**పెద్దపప్పూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



మండలంలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీచక్రభీమలింగేశ్వర స్వామికి సోమవారం అర్చకులు బాలుస్వామి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. మాఘమాసం రెండవ సోమవారం సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అశ్వత్థానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.

## 67 క్లైయిమ్ చేయని మోటార్ సైకిల్‌లను తుక్కు కింద బహిరంగ వేలం

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

67 క్లైయిమ్ చేయని మోటార్ సైకిల్‌లను తుక్కు కింద బహిరంగ వేలంను ఉదయం 10 గంటలకి ఉపరవాణ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించబడునని ఉప రవాణా కమిషనర్ ఎం.వీర్రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కనుక వేలంలో పాల్గొనే ఆసక్తి కలిగిన వేలం దారులు 5000 రూపాయలు ధరావత్ చెల్లించి వేలంలో పాల్గొనవలసిందిగా తెలియజేశారు.

## కట్టకిందపల్లి గ్రామైఖ్యసంఘం డబ్బు దుర్వినియోగం

- విచారించి చర్యలు తీసుకోవాలని ఏపిఎం నల్లప్పకు వినతి



డబ్బు దుర్వినియోగంపై ఫిర్యాదు చేస్తున్న దృశ్యం.

**పామిడి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

మండల పరదిలోని కట్టకిందపల్లి గ్రామైఖ్యసంఘం డబ్బును ధుర్వినియోగం చేశారని విచారించి బాద్యులపై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం వెలుగు ఏపిఎం నల్లప్పకు గ్రామస్థులు విన్నవించారు. 2019-20 సంవత్సరానికి సంబందించి ప్రతి మహిళా సంఘం నుండి మృతి చెందిన వారితో పాటు సంఘం మారిన వారి డబ్బును అప్పటి సిసి, ఆనిమేటర్ ఇరువురూ కలిసి గ్రామైఖ్యసంఘం లీడర్లను తప్పుదోవ పట్టించి ధుర్వినియోగం చేశారని తెలిపారు. గ్రామంలోని ప్రతి మహిళా సంఘానికి సంబందించిన బ్యాంకు ఖాతాపుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించి డబ్బు ధుర్వినియోగంపై విచారించి బాద్యులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సంబందిత అధికారులు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు.

## ఎంఎస్ఎస్ సేవా సంస్థ నూతన వధువుకు పెళ్లి కానుకలు పంపిణీ



నూతన వధువుకు పెళ్లి కానుకలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్,ఫిబ్రవరి10ప్రభాతవార్త**

ఎంఎస్ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీ చంద్రబాబునగర్‌లోని నూతన వధువుకు పెళ్లి కానుకలైన బంగారు తాళిబొట్టు,పట్టుచీర,డ్రస్‌లు,చీరలను ఎంపిటిసి మహబూబ్ బీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎంఎస్ఎస్ సాధిక్,మహబూబ్‌భాషా,షరీప్,మఖాన్ ముస్తఫా,కాజా,అక్కమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కందుల కోనుగోలు కేంద్రానికి తరలివచ్చిన రైతులు

**అనంతపురం రూరల్,ఫిబ్రవరి10ప్రభాతవార్త:**



రాచానపల్లి కందుల కోనుగోలు కేంద్రం వద్ద రైతులు

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీలో ప్రభుత్వం రైతుల నుంచి కందులు కోనుగోలు కేంద్రంను ఏర్పాటు చేయడంతో సోమవారం కామారుపల్లి పంచాయితీలోని రైతులు వారు పండించిన కందులను ఆటోలోను, ట్రాక్టర్‌లోను తీసుకరావడంతో కందుల కోనుగోలు కేంద్రం అధికారులు వాటీని క్వింటాళ్లు రూ.7550 చోపున రైతుల వద్ద నుంచి కందులను కోనుగోలు చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కర కార్యక్రమానికి పలు శాఖల అధికారులు డుమ్మా



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దార్ మోహన్‌కుమార్

**అనంతపురం రూరల్,ఫిబ్రవరి10ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం తహశీల్దార్ కార్యాలయాంలో నిర్వహించిన మండల ప్రజా సమస్యల పరిష్కర వేదిక కార్యక్రమాని తహశీల్దార్ మోహన్‌కుమార్ నిర్వహించగా ఈ కార్యక్రమానికి పలు శాఖల అధికారులు దుమ్మా కోటారు. కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కర వేదికకు కేవలం కొన్నిశాఖల అధికారులు హాజరైయ్యారు. మిగతాశాఖాల మండల అధికారులు గైర్హాజరు అయ్యారు. రూరల్ ప్రజా సమస్యల పరిష్కర వేదికలో పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు తహశీల్దార్ మోహన్‌కుమార్ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డిటీ మంజునాథ్,ఆర్ఐ సందీప్,ఏపిఓ చంద్రకళ,ఏఈఓ అలేఖ్య,మాజీ జెడ్పటిసి వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి పాముదాయి రఘు,విఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకూ ప్రత్యేక గుర్తింపు నెంబర్

**ఆత్మకూరు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

రైతుల సంక్షేమానికి ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయి. వ్యవసాయం సాగించే అన్నదాతలపై వాతావరణం,అనావృష్టి,అతివృష్టి వల్ల నష్టాలు కలిగిస్తూంటాయి.అలాంటి వేళ వారిని ఆదుకునేందుకు పథకాలు,సేవలు సక్రమంగా అందించేందుకు కొన్నిసార్లు క్షేత్రస్థాయిలో అడ్డంకులు ఎదురవు తున్నాయి. బాధితులెవరో గుర్తించేందుకు అవాంతరాలు తలెత్తున్నాయి. వాటిన్నింటిని అధికమించి సేవలును సమర్థంగా,పారదర్శంగా అందించాలని కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు నిర్ణయించాయని వ్యవసాయాధికారి, ఏఈఓ సుజిత తెలియజేశారు. సోమవారం నుంచి అన్ని గ్రామాల్లో ప్రతి రైతుకు విశిష్ఠ గుర్తింపు సంఖ్య ఇచ్చేందుకు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.అందులో భాగంగా ప్రభుత్వం ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రీ పేరుతో రైతుకు 14 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇవ్వాలని నిర్ణయించాయన్నారు.రైతులకు ప్రభుత్వాలు అందించే పీఎం కిసాన్ చెల్లింపులు,అన్నదాత సుఖీభవ,పంటల భీమా,పంటల రుణాలపై వడ్డీ రాయితీ,రాయితీలపై వ్యవసాయ యంత్ర పరికరాలు,సూక్ష్మ సేద్యంపై రాయితీ పలు సేవలు పొందాలంటే ప్రభుత్వం అందించే విశిష్ఠ నెంబరును ప్రతి రైతు పొందాలని తెలియజేశారు.ప్రతి రైతు అధార్ కార్డు,ఫోన్ నెంబర్,పొలం పాసు పుస్తకంను తీసుకొని గ్రామంలో గల రైతు సేవా సిబ్బందిని కలిసి ప్రత్యేక రైతు గుర్తింపు నెంబరును పొందాలని రైతులకు సూచించారు.

## పంచాయితీ మోటర్ విద్యుత్ కేబుల్ అపహరణ

**శింగనమల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మాలకొండ వద్ద ఉన్న పంచాయితీ మోటారు విద్యుత్ కేబుల్ వైర్‌ను ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. రెండు రోజుల క్రితం మండల కేంద్రంలోని దుర్గాంజినేయ స్వామి గుడి వద్ద ఉన్న పంచాయితీ మోటారు కేబుల్ 150 మీటర్లు చోరీ చేశారు. వరుసగా దొంగలు చోరీకి పాల్పడుతూ పోలీసులకు, ప్రజలకు సవాల్ విసురు తున్నారు. ఇప్పటికైనా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి కేబుల్ దొంగలను పట్టుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



కేబుల్ వైర్ కత్తిరించిన దృశ్యం

06ATP27_06ATP27.qxd 10-02-2025 PM 11:33 Page 1



## విద్యార్థుల అడ్మిషన్ రికార్డుల కోసం పాఠశాలవద్ద ఆందోళన..!

- తమవద్ద లేవనడంతో యాజమాన్యంపై కుటుంబ సభ్యుల మండిపాటు
- పాఠశాలకు తాళాలు వేసేందుకు యత్నం, అడ్డుకున్న పోలీసులు
- మండల విద్యాధికారి కార్యాలయం ముందు బైటాయించి ధర్నా
- సమాధానం చెప్పకుండా ముఖం చాటేసిన విద్యాధికారిపై ఆగ్రహం
- డీఈఓ, డివైఈఓలకు ఫోన్ చేసి పరిస్థితులు వివరించి ఆందోళనకారులు


మండల విద్యాధికారి కార్యాలయం ముందు బైటాయించి ధర్నా చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు

ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

విద్యార్థుల అడ్మిషన్, తదితర రికార్డుల కోసం వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగిన ఘటన ఉరవకొండ పట్టణంలోని ది ఎడిసన్ పాఠశాలవద్ద సోమవారం చోటు చేసుకుంది. విద్యార్థుల పేర్లు, ఇంటి పేర్లు, తల్లిదండ్రుల పేర్లలో తప్పులను సరిచేసి అపార్ అప్డేషన్ చేయించుకోవాలంటే విద్యార్థుల అడ్మిషన్ రికార్డులు తప్పనిసరి. స్థానిక గవిమఠం ఆవరణంలో నడుస్తున్న దిఎడిసన్ పాఠశాలలో ఉరవకొండ పట్టణంతో పాటు చీకలగుర్కి, చాబాల, రేణిమాకులపల్లి, లత్తవరం తదితర గ్రామాలకు చెందిన 1 నుంచి 5వ తరగతి వరకు చదివిన 73 మంది విద్యార్థులకు సంబంధించి రికార్డులన్నీ మాయమయ్యాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు రికార్డుల కోసం పాఠశాల చుట్టూ ప్రదీక్షిణలు చేస్తున్నా యాజామన్యం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ వస్తోంది. దీంతో విసిగిపోయిన వారు ఉదయం పాఠశాల వద్దకు చేరుకొని ప్రస్తుతం పాఠశాలను నిర్వహిస్తున్న వారితో గొడవకు దిగారు. రికార్డులు ఇచ్చేంతవరకు పాఠశాల నడవడానికి వీలులేదంటూ తాళాలు వేయడానికి ప్రయత్నించగా ఎస్ఐ జనార్ధన నాయుడు సిబ్బందితో అక్కడికి చేరుకొని వారిని నిలువరించారు. ఈ క్రమంలో ఆందోళన కారులు మండల విద్యాధికారి కార్యాలయంకు చేరుకోగా అప్పటికే సమాచారం అందుకున్న మండల విద్యాధికారి ఈశ్వరప్ప బయటికి వెళ్లిపోయి ఫోన్ సైతం స్విచ్ ఆఫ్ చేసుకున్నారు. దీంతో అక్కడేవున్న ఎంఈఓ-2 రమాదేవికు పరిస్థితులను వివరించిన వారు చేసేదేమీలేక కార్యాలయం ముందు బైటాయించి ఆందోళన నిర్వహించారు. రికార్డులు ఇప్పించకుండా ఎంఈఓ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తమ పిల్లల భవిష్యత్తుతో పాఠశాలల యాజమాన్యాలు ఆడుకొంటున్నా పట్టించుకోవడంలేదని వారు డీఈఓ, డిప్యూటీ డీఈఓలకు ఫోన్‌చేసి సమస్యను తెలియజేయగా వారు తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా గవిమఠం ఆవరణంలో ఉన్న ఎడిసన్ పాఠశాలను కొందరు లీజుకు తీసుకొని నడుపుకొంటుండగా యాజమాన్యానికి, లీజుదారులకు మధ్య గొడవలు చెలరేగిన క్రమంలోనే లీజుదారులు జ్యోతి పాఠశాల రికగ్నైజేషన్‌పై మరొకచోట పాఠశాల పెట్టుకొని ఇక్కడున్న పిల్లలందరినీ తమవెంట తీసుకెళ్లారు. ఈక్రమంలోనే ఎడిసన్ పాఠశాలలో చదివిన పిల్లలకు సంబంధించిన రికార్డులు మాయం కావడం విశేషం.


ది.ఎడిసన్ పాఠశాల ముందు ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడుతున్న ఎస్ఐ జనార్ధనాయుడు

## అభాసుపాలవుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక..!

- కార్యక్రమానికి దుమ్మా కొడుతున్న మెజార్టీ శాఖల అధికారులు
- సమస్యలు చెప్పుకోవడానికి వచ్చి వెనుదిరుగుతున్న ప్రజలు

ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త


తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరైన ఒకే ఒక్కడు వ్యవసాయశాఖ ఏఈఓ భరత్‌రాజ్

రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉరవకొండలో అభాసుపాలవుతోంది. ప్రతి సోమవారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో ఈ కార్యక్రమం తూతూ మంత్రంగా కొనసాగుతోంది. కార్యక్రమానికి నాలుగైదు ప్రధాన శాఖల అధికారులు, సిబ్బంది మినహా మిగిలిన శాఖలకు చెందినవారు దుమ్మా కొడుతూ వస్తున్నారు. సోమవారం డిప్యూటీ తహశీల్దార్ భోగనగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వ్యవసాయశాఖ ఏఈఓ భరత్‌రాజ్ మినహా ఏ ఇతర శాఖలకు చెందిన అధికారులు హాజరు కాలేదు. దీంతో వివిధ సమస్యలను అధికారులకు చెప్పుకుందామని పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన అనేకమంది ప్రజలు అక్కడ అధికారులెవరూ లేకపోవడంతో వెనుదిరగాల్సి వచ్చింది. జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు తప్పకుండా హాజరై వినతులు స్వీకరించి వాటిని ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశిస్తున్నా ఇక్కడ ఎప్పుడూ ఇదే పరిస్థితి ఉంటుందని వారానికి ఒక్క రోజు కూడా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండటంలేదని పలువురు విమర్శించారు. నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్న అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

## బాల్యవివాహాలను అరికట్టేందుకు కృషి చేయాలి

### ఆర్డీటి రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున


సమావేశంలో మాట్లాడుతున్న మల్లికార్జున

గుడిబండ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

మండల పరిధి లోని రాళ్ళపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్డిటీ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై విద్యా ర్థులకు, తల్లిదండ్రు లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ లు శాంతలక్ష్మి, నాగమల్లేశ్వరి, ఆర్డీటి రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ బాలలు మన జాతీయ సంపద అని వారిని కాపాడవలసిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని అలాగే బాలలు కుడా తమ హక్కులను, భాధ్యతలను తెలుసుకొని నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్టుగా భవిషత్తు లో ప్రతి ఒక్కరు అత్యన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. అలాగే గుడిబండ మండలాన్ని బాల్య వివాహాలు లేని మండలంగా తయారు చేయడానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరారు. అదేవిధంగా అమ్మాయిలు అవకాశాలను అందిపుచ్చుకోవాలని ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. తల్లిదండ్రులు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం, ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి మహిళా అభివృద్ధి విభాగం టీం లీడర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ కమలమ్మ, ప్రధానోపాధ్యాయులు భారతి, ఉపాధ్యాయులు లక్ష్మి, మంజుల, అంగన్వాడి కార్యకర్తలు శాంతి, లక్ష్మి , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాగోడు రంగనాథస్వామి రథోత్సవం

అగళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



రథాన్ని అలంకరించిన దృశ్యం

అగళి మండలానికి సరిహద్దులో ఉన్న కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా శిర తాలూకా మాగోడు రంగనాథస్వామి రథోత్సవం ఘనంగా జరిగింది. శనివారం జలది ఉత్సవం పూర్తికాగా సోమవారం పూల రథాన్ని రంగనాథ స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి లాగారు. గత రెండు రోజులుగా హోమాలు, మంత్రాలతో పూజారులు పూజలు నిర్వహించారు. మాగోడు రంగనాథస్వామి రథంపై టన్నుల కొద్ది పూలు వేయడం ఆనవాయితీ. భక్తులు తాము అనుకున్న కోరికలు నెరవేరాలని, తమ కష్టాలు తీరాలని, ఐశ్వర్యం సిద్దించాలని, దీర్ఘకాలిక రోగాలు రోగాలు నయం కావాలని, వివాహం కానివారికి జరగాలని, కోరికలతో వెళ్లి స్వామి రథంపై పూలు వేశారు. పూల మాలలు వేయడం మూలంగా స్వామి సంతోషించి భక్తుల కోరికలను తీర్చుతారు. మధ్యాహ్నం రంగనాథస్వామి మడి తేరును భక్తులు పోటీ పడి లాగారు. రాత్రి పెద్ద తేరును లాగారు. భక్తులు పోటీ పడి ఈ రథాన్ని లాగారు. రంగనాథస్వామి దేవాలయం చాలా పురాతనమైనది. ఆంధ్ర నుంచే కాకుండా కర్ణాకట ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఈ దేవాలయానికి హాజరవుతారు. ఈ రథంపై పూలహారాలతోపాటు బొరుగులు, బెల్లం, చల్లుతారు. ఇవి చల్లడం మూలంగా స్వామి సంతోషించి కోరికలను తీరుస్తారని భక్తుల విశ్వాసం. ఈ రథోత్సవానికి హాజరైన భక్తులకు ఆలయ మండలి వారు, గ్రామస్తులు భోజన వసతిని ఏర్పాటు చేశారు.

## లో ఓల్టేజీ సమస్యను తీర్చాలని సబ్ స్టేషన్ ముందు రైతుల ధర్నా

- పంటలు ఎండిపోతున్నాయి రక్షించండని ఏడిని చుట్టుముట్టిన రైతులు

అగళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త


సబ్ స్టేషన్ ముందు ధర్నా చేస్తున్న రైతులు

లో ఓల్టేజీ సమస్యను తీర్చాలని, పంటలు ఎండిపోతున్నాయని నాణ్యమైన విద్యుత్‌ను రైతులకు అందించాలని డిమాండ్లతో రైతులు హెచ్‌డి హళ్లి సబ్ స్టేషన్ ముందు రైతులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఒక సందర్భంలో విద్యుత్ కార్యాలయంలోకి చొచ్చుకెళ్లారు. పంటలు ఎండిపోతున్నా మా గోడు పట్టదా అని రైతులు ఏడిని ప్రశ్నించారు. హెచ్‌డి హళిల సబ్ స్టేషన్‌ను ఆలూడి, మధూడి, అగళి, ఇరిగేపల్లి ప్రాంతంలోని రైతులకు ఇవ్వడం మూలంగానే ఇక్కడ లోడ్ అధికమై లో ఓల్టేజీ సమస్య ఏర్పడిందని, 9 గంటలు ఇవ్వాల్సిన కరెంటును ఆరు గంటలు ఇవ్వడం లేదని, గత ఆరేళ్లగా ఈ సమస్యను ఎదుర్కొంటున్నామని రైతులు అన్నారు. జంపర్ కట్ అవడం, తరచూ ఓ ఓల్టేజీ సమస్య వల్ల స్టార్టర్లు, మోటార్లు కాలిపోతున్నాయని, అదొక పక్క నష్టం జరుగుతోందన్నారు. మన సబ్‌స్టేషన్ పరిధిలోని రైతులకు కాక, ఇతర ప్రాంత,ఇతర గ్రామాల రైతులకు కరెంటు ఇ వ్వడం మూలంగానే లో ఓల్టేజీ సమస్య ఏర్పడిందని, వక్క, మామిడి, పండ్ల తోటలు, పూలతోటలు, రాగి మొక్క జొన్న, టమోటా, మల్బరి, ఇలాంటి పంటలు అన్నీ మాడిపోతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంటు ఇచ్చినా ఓ ఓల్టేజీ కారణంగా మోటార్లు రన్ కావని, పొలాలకు నీరు పెట్టలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఏడిని రైతులు చుట్టుముట్టి తమ సమస్యను పరిష్కరించాలన్నారు. గంటల కొద్ది అధికారులను చుట్టుముట్టి లో ఓల్టేజీ సమస్యను తీర్చాలని నాణ్యమైన విద్యుత్‌ను 9 గంటలు ఇవ్వాలని నినాదాలు చేశారు. తాత్కాలికంగా నాలుగు విద్యుత్ స్తంభాలు వేస్తే 40 ట్రాన్స్‌ఫార్మర్లలో విద్యుత్ లోడు తగ్గి మీకు కరెంటు అందించ వచ్చని నాలుగైదు రోజుల్లో మీ సమస్యను పరిష్కరిస్తామని ఏడి రైతులకు హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. లైన్‌మెన్ ఉమాపతి గౌడ, విద్యుత్ సిబ్బంది ఉన్నారు. ఒక సందర్భంలో విద్యుత్ కార్యాలయంలోకి కాకుండా సబ్ స్టేషన్‌లోకి సైతం రైతులు దూసుకుపోయారు. ఏది ఏమైనా రైతుల హితాన్ని దృష్టిలో ఉంచుకుని సక్రమంగా నాణ్యమైన విద్యుత్‌ను, లో ఓల్టేజీ లేకుండా నాణ్యమైన విద్యుత్‌ఌ అందించాల్సిన అవసరం ఉంది.

## ఘనంగా శ్రీశంకరలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

మడకశిర ఫిబ్రవరి 10 ప్రభాతవార్త;


ప్రత్యేక పూజలు చేయిస్తున్న అనంతరాజు

మండల పరిధిలోని హరేసముద్రం పంచాయతీ లోని క్యాంపురం గ్రామంలో కుంచటిగ కులస్తుల ఎరడుకేరే గోత్రం అన్నదమ్ముల ఇలవేల్పు దేవుడు శ్రీశంకరలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంను సోమవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునుండే స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలను నిర వ్రహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎలేరాంపురం మఠం శ్రీశ్రీశ్రీహనుమంతనాద స్వామీజీ మరియు రోళ్ల జడ్పిటీసి అనంతరాజులు పాల్గొన్నారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రతే ్యక పూజలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ఎలేరాంపురం మఠం శ్రీశ్రీశ్రీహనుమంతనాద స్వామీజీ మరియు రోళ్ల జడ్పిటీసి అనంతరాజులకు ఆలయ కమిటీ సభ్యులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హరేసముద్రం పంచాయతీ సర్పంచ్ కరియణ్ణ, రోళ్ల నరసింహారెడ్డి, కాంతరాజు, గౌడనహళ్ళి మాలేగౌడ్, పుట్టరంగప్ప, తుకారాం, నటరాజ్, నాగరాజు, పిఎన్.మారుతి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాముకు నిప్పు..


గడ్డివాము కాలి బూడిదైనా దృశ్యం..

చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి, 10(ప్రభాతవార్త

మండలంలోని న్యామద్దల పంచాయితీ పరిధిలోని హరియాన్ చెరువు,గ్రామంలో కంచి కుంట ఆదినారాయణ, అనే రైతు గడ్డివాముకు గుర్తుతెలియని వ్యక్తులు, ఆదివారం రాత్రి నిప్పు పెట్టారు, ఇది గమనించిన చుట్టుపక్కల రైతులు, విషయం ఆదినారాయణ తెలియజేయగా, ఆ రైతు, విషయం తెలుసుకుని, అక్కడికి వచ్చే లోపు గడ్డివాము పూర్తిగా ఖాళీ బూడిదయింది, అది చూసిన రైతు కన్నీరు, మున్నీరై బోరున పిలిపించాడు, ఆ రైతు వైఎస్ఆర్సిపి అభిమాని కావడంతో, విషయం, తెలుసుకున్న వైఎస్ఆర్సిపి మండల నాయకుడు, న్యామద్దల రామకృష్ణారెడ్డి, హరన్ చెరువు, గ్రామానికి వెళ్లి, అక్కడ, జరిగిన సంఘటనను,పరిశీలించి, ఆ రైతుకు ఆర్థిక సహాయం కింద పదివేల రూపాయలు అందజేసి, భరోసా కల్పించారు, రామకృష్ణారెడ్డి వెంట నిరుగంటి నరసింహులు, పార్నాపల్లి రామాంజి, తలారి రామకృష్ణ, సనప, బిల్లే నగేష్ ఉప్పర ఆంజనేయులు రాహుల్, జంపరా శివ, తదితరులు ఉన్నారు.

## స్థానికంగా బిజెపి బలోపేతమే లక్ష్యంగా కమిటీల ఏర్పాటు


మండల కన్వీనర్ రామును శాలువాతో సన్మానిస్తున్న నియోజకవర్గ కన్వీనర్ గోపాల్‌రెడ్డి

తాడిమర్రి ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త)

మండలంలో బిజెపిని బలోపేతం చేసి వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మండల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని నియోజకవర్గ కన్వీనర్ గంగులకుంట గోపాల్ రెడ్డి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ బీజేవైఎం అధ్యక్షులు కొంక నాగార్జున ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని మీడియా పాయింట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కమిటీ ఏర్పాటు కోసం నాయకులు కార్యకర్తల నుండి అభిప్రాయాలు సేకరించి ఆశవహుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ బలోపేతం కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి సమాన గౌరవ మర్యాదలు దక్కుతాయని పదవుల కోసం పైరవీలు చేయాల్సిన అవసరం లేదు అన్నారు. పార్టీలో నాయకులు కార్యకర్తలు అందరూ సమానమేనని ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనే బేదాభిప్రాయాలను పక్కనపెట్టి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన మండల కన్వీనర్ దేవరరామ్మోహన్‌ను పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువా కప్పి సత్కరించారు .ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ ఎస్వీ పోతలయ్య అనుగుత్తి రమణ సి రామాంజనేయులు భాస్కర్ కునుకుంట్ల శ్రీనివాసులు పెద్దకోట్ల పార్థసారథి ఆర్వేటి ఆనంద్ రవీంద్రారెడ్డి పెద్దకోట్ల రమణ వీర రాఘవ నాయన పల్లి శిక్షావలి భీమ రాయినిపేట రాజు మరిమేకలపల్లి నారాయణస్వామి బీసీ నారాయణస్వామి నాగభూషణ ఆదినారాయణ దళిత మోర్చా నాయకులు శ్రీరాములు గంగాధరతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాం

### మంత్రి సత్య కుమార్ వ్యక్తిగత కార్యదర్శి హరీష్


బిజెపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బిజెపి నాయకులు

ధర్మవరం,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త

పట్టణంలోని 30 వార్డుకు చెందిన వైసిపి నేత కుంచపు నారప్ప తన అనుచరులతో కలిసి సోమవారం బిజెపిలో చేరారు మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ స్వామి నారప్పకు కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించి ఈ సమావేశంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ ధర్మవరం అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజల మద్దతుతో బీజేపీ మరింత బలపడుతోంది. మంత్రిగా ఉన్న సత్య కుమార్ గారు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, పార్టీలో చేరినందుకు వారికి అభినంద నలు తెలిపారు, ధర్మవరం అభివృద్ధిలో అందరూ భాగస్వాములవ్వాలని" సూచించారు. వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన అనేక అవినీతిని మరియు అరాచకాలను నిరసిస్తూ, వారు శుద్ధమైన రాజకీయాలను అనుసరిస్తారని హరీష్ బాబు పేర్కొన్నారు. అనంతరం సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి మాట్లాడుతూ మధ్యప్రదేశ్ హర్యానా తర్వాత 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ గెలవడం జరిగింది అని తెలిపారు. ఢిల్లీలో అనేక స్థానాల్లో దాదాపు 12 స్థానాల్లో మైనార్టీస్ ఎక్కువగా ఉన్నటువంటి స్థానాల్లో ఈరోజు భారతీయ జనతా పార్టీ గెలవగలిగిందని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా డబల్ ఇంజన్ సర్కార్ అలయన్స్ లో కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తుందని గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో వేల కోట్ల నిధులు దుర్వినియోగం అయ్యాయని పోలవరానికి ఇచ్చిన నిధులన్నీ కావచ్చు లేక హాస్పిటల్ కి కావచ్చు లేక మెడికల్ కాలేజ్ కావచ్చు ఇచ్చిన నిధులన్నీ పక్కదారి మళ్లించారు అని అవన్నీ కూడా వైసీపీ నాయకుల జేబుల్లోకి వెళ్ళాయని జిల్లా ఇంచార్జ్ జిఎం శేఖర్ అన్నారు. తదనంతరం కొత్తగా బీజేపీలో చేరిన నాయకులు సత్య కుమార్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసిన అలాగే పార్టీ కొరకు తమ కృషి ఎల్లప్పుడూ వుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి, మంత్రి కార్యాలయ సిబ్బంది, ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, సాకే ఓబులేసు ,దోల రాజారెడ్డి, రూరల్ అధ్యక్షులు గోట్లురు చంద్ర, తాడిమర్రి మండల అధ్యక్షుడు దేవర రాము, బత్తలపల్లి అధ్యక్షుడు ఆకులేటి భాస్కర, బిజెపి నాయకురాలు లీలావతి, జింక రామాంజనేయులు, బోయ పెద్దలింగమయ్య బ్రదర్స్, బిజెపి నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్, అంగజల రాజు, బిజెపి మహిళా నాయకురాలు, మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పవర్ ప్లాంట్ వల్ల నష్టపోతున్న రైతులు

### పట్టించుకోని యాజమాన్యం


నిరసన వ్యక్తం చేస్తున్న దాడితోట పార్నపల్లి రైతులు

తాడిమర్రి ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త)

తాడిమర్రి మండల పరిధిలోని దాడి తోట, పెద్దకోట్ల, చిల్ల కొండయ్య పల్లి గ్రామాల మధ్య గల కొండలపై అదాని విద్యుత్ కర్మాగారం నిర్మిస్తున్నారు. కొండపైన నీటి నిల్వ కోసం తవ్వకాలు జరుపుతున్నారు. తవ్వకాల్లో వెలువడిన మట్టిని ఒకచోట గుట్టలుగా టిప్పర్ల ద్వారా వదులుతున్నారు. టిప్పర్లతో వదులుతున్న మట్టి ద్వారా దుమ్ము ధూళి దగ్గరలో ఉన్న అరటి, చీని, దానిమ్మ తోటలపై పేరుకుపోవడంతో ఆ యొక్క పంటలను ఏ ఒక్క వ్యాపారి కొనడానికి ముందుకు రావడం లేదు. నష్టపోతున్న చుట్టుపక్కల రైతులు అదాని విద్యుత్ కర్మాగారంకు వెళ్లే అనంతపురం పులివెందుల రహదారిపై తమ ట్రాక్టర్లు అడ్డుపెట్టి తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రహదారి వెంబడి గంటసేపు వందల వాహనాలు నిలిచిపోవడం జరిగింది. తమకు న్యాయం జరిగే విధంగా అదాని కంపెనీ యాజమాన్యాన్ని రైతులు కోరడం జరిగింది. యాజమాన్యం పై అధికారులతో చర్చించి రైతులకు న్యాయం చేయడానికి పది రోజులు గడువు కోరడం జరిగింది.

## ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించండి


పీహెచ్సీ లను తనిఖీ చేస్తున్న దృశ్యం

అమరాపురం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలంలోని అమరాపురం హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యాధికారిని ఫిరోజబేగం సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ మంజువాణి, డాక్టర్ భార్గవ్ ,డాక్టర్ మాధుర్య విజయకుమార్ ,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్లను పరిశీలించడంతోపాటు పలు రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో సిహెచ్సి లను ఏర్పాటు చేసినట్లు ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. గ్రామస్థాయిలో కూడా ఏఎన్ఎంలు మరియు సంబంధిత సిబ్బంది ప్రజల యొక్క ఆరోగ్య సమస్యలను తెలుసుకోవడంతో పాటు ఆరోగ్యశాఖ సేవలను వివరించాలని ఆమె ఆదేశించారు.

## ఉరవకొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏఎస్పి

ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఉరవకొండ పోలీస్ స్టేషన్ ను సోమవారం సాయంత్రం అదనపు ఎస్పీ రమణమూర్తి తనిఖీ చేశారు. ఉరవకొండ పోలీస్ స్టేషన్ కు నూతన భవనాల నిర్మాణ ప్రతిపాదనలపై ఆయన క్షేత్ర పరిశీలన చేశారు. ఈ క్రమంలోనే పోలీస్ స్టేషన్ పక్కన, వెనుకాల ఉన్న ఖాళీ స్థలాన్ని పెట్రోల్ బంకుకు లేదా కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి బాడుగకు ఇచ్చే విషయమై కూడా ఆయన స్థానిక అధికారులతో చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఎస్పీ క్రైమ్ రికార్డులు పరిశీలించి ఇతరత్రా అంశాలపై అధికారులతో చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గుంతకల్లు డిఎస్పి శ్రీనివాసులు, యుపిఎస్ సీఐ మహానంది, రూరల్ సీఐ చిన్న గౌస్, ఎస్సై జనార్దన్ నాయుడు సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా శ్రీ కెంచమాంబదేవి జలధి ఉత్సవాలు

అమరాపురం ఫిబ్రవరి 10ప్రభాతవార్త


జలది ఉత్సవాల దృశ్యం


ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

మండల పరిధిలో గౌడనకుంట గ్రామంలో వెలసిన కుంచిటిగ సోమేనహళ్ళి జానకల్లు గోత్రానికి చెందిన ఆరాధ్య దైవం శ్రీ కెంచమాంబ దేవి పెద్ద జాత్ర ఉత్సవాలలో సోమవారం అమ్మవారి విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. అదేవిధంగా జలధి ఉత్సవాలు సందర్భంగా గ్రామ సమీపంలోని వంక వద్ద ఉత్సవ విగ్రహాలకు గంగాపూజ కార్యక్రమాన్నినిర్వహించచారు. ఈ సందర్భంగా కేంచామాంబ దేవికి విశేష పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంచమాంబ దేవి దేవస్థాన సేవా సమితి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. జలదిఉత్సవాలు సందర్భంగా కెంపెగౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు.

## 13న గోరంట్ల ఏఎన్‌కె డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

- అర్హత కలిగిన నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి
- కరస్పాండెంట్ కెంపుల లక్ష్మీనారాయణ

గోరంట్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త


ఏఎన్‌కె డిగ్రీ కళాశాల (ఫైల్‌ఫోటో)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏఎన్‌కె డిగ్రీ కళాశాల నేతృత్వంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల కొరకు ఈ నెల 13న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ కెంపుల లక్ష్మీనారాయణ తెలిపారు. కళాశాల ఆవరణలో 13న 6 కంపెనీల ఆధ్వర్యంలో ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్‌మేళాకు హాజయ్యే వారు 10, ఇంటర్, డిగ్రీ, డిప్లమో పూర్తి చేసి వుండాలని, 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన వారు అర్హులన్నారు. ఎంపికైన వారికి నెలకు 12 వేల నుండి 20 వేల రూపాయల వరకు వేతనం వుంటుందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు శ్రీసత్యసాయి జిల్లా, బెంగుళూరులో ఉద్యోగం చేయాల్సి వుంటుందన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారు తమ బయోడేటాతో పాటు ఆధార్‌కార్డు, విద్యార్హత పత్రాలను తీసుకుని ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు. కావునా జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల కరస్పాండెంట్ కెంపుల లక్ష్మీనారాయణ, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తెలియచేశారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు నైపుణ్యం.ఏపి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9676706976కు సంప్రదించాలని వారు తెలియచేశారు.

## సెంటు స్థలం రద్దు చేసి రెండు సెంట్ల స్థలం ఇవ్వాలి

గుత్తి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

గతంలో ప్రభుత్వం నివాసన గృహాలకై ఇచ్చిన ఒక సెంటు స్థలాన్ని రద్దు చేసి రెండు సెంట్లు స్థలం కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు దేవరగుడి జగదీష్ డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గాంధీచౌక్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ టిడ్కో గృహ లబ్దిదారుల సౌకర్యార్థం మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇంటి పట్టాతో పాటు పక్కా గృహాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియాకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామదాసు, రాజు, సూర్యనారాయణరెడ్డి, పద్మావతి, నజీర్, షఫీ, తదితరులు పాల్గొన్నారు.


దేవరగుడి జగదీష్ మాట్లాడుతున్న దృశ్యం

09ATP27_09ATP27.qxd 10-02-2025 PM 11:35 Page 1



# అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్సీ



సీసీ రోడ్డు ప్రారంభం దృశ్యం

**అమరాపురం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని హేమావతి గ్రామంలో పలు అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధి హామీ పథకం మరియు పంచాయతీరాజ్ క్రింద ఏర్పాటుచేసిన గోకులం షెడ్డు ప్రారంభోత్సవం అదేవిధంగా వాల్మీకి సర్కిల్ నందు బీసీ కాలనీకి త్రాగునీటి సరఫరా పైప్ లైన్ ఏర్పాటు చేసిన జల జీవన్ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద ప్రజలకు ఉచిత ఫ్లోరైడ్ రహిత వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రక్కన ఏర్పాటు చేసిన 15 లక్షల రూపాయల సిసి రోడ్డు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం శ్రీ సిద్దేశ్వరస్వామి దేవాలయం నందు విశేష పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, అధికారులు ఆర్డబ్ల్యూఎస్ డి ఈ మనునాయక్, ఆర్ అండ్ బి డిఈ ఏపిడి లక్ష్మీనారాయణ, హసిల్దార్ లక్ష్మీనరసింహ, ఎంపీడీవో రామారావు, ఏపీవో జగదీష్ ,ట్రాన్స్కొ ఎఇ సిద్దేశ్వర, ఆర్డబ్ల్యూ ఎస్ హరి, ఆర్ అండ్ బి ఏ ఈ నరసింహమూర్తి, గ్రామ కార్యదర్శి నరేష్ బాబు, సీఐ రాజకుమార్, ఎస్సై ఇషాక్ బాషా, డిపి మండల కన్వీనర్ గణేష్ మాజీ జెడ్పిటిసి నరసింహా మూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు రామచంద్రప్ప, జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి ,టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నవీన్ కుమార్, తెలుగుతో ఉపాధ్యక్షుడు కేఎన్ఎం శివకుమార్, సీనియర్ నాయకులు కుమార్ స్వామి, ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ ,తిప్పజ్జ, మాజీ ఎంపిటిసి శివకుమార్, ఎంపిటిసి ఓంకార్ స్వామి, క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణమూర్తి ,శ్రీనివాస్, దయానంద్ ,రామచంద్రప్ప, శివన్న ,తిప్పేస్వామి, మాజీ సర్పంచ్ హనుమంతరాయ, ఈరన్న, దయానంద్, ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్లు గౌడ రంగప్ప, చంద్ర జనసేన నాయకులు మండల ఉపాధ్యక్షుడు అనిల్, నాగరాజు, హనుమంత రాయ ,శివకుమార్, గునిహళ్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి

- 2022లో కరోనా బారినపడి కోలుకోని వైనం

**ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



ఎస్.చంద్రశేఖర్ భౌతిక కాయం



ఎస్.చంద్రశేఖర్ (ఫైల్‌ఫోటో)

పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో నివాసముండే ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎస్.సత్యవరప్రసాద్ (47) అనారోగ్యంతో మృతి చెందాడు. దాదాపు ఏడాది కాలంలో బెంగళూరులో ఉండే తన సోదరి ఉష ఇంట్లో ఉంటూ చికిత్స పొందుతున్న ఆయన సోమవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ప్రపంచంలో కరోనా విలయతాండవం చేసిన 2022లో ఎస్.సత్యవరప్రసాద్ మహమ్మారి బారినపడగా ఉపిరితిత్తులు బాగా దెబ్బతినడంతో కృత్రిమ శ్వాస తీసుకొంటూ నాలుగేళ్ళుగా చావుతో పోరాడుతూ వచ్చాడు. 2008లో జరిగిన డీఎస్సీ ద్వారా ఎస్జీటీ ఉద్యోగం పొందిన ఆయన ప్రస్తుతం విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలోని ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య మధు, ఇద్దరు కుమార్తెలు లాస్య, పూర్ణశ్రీ ఉన్నారు. ఎస్.సత్యవరప్రసాద్ తండ్రి ఎస్.ఆంజినేయులు మండల విద్యాధికారిగా పనిచేసి పదవీ విమరణచేసిన తరువాత మరణించారు. సోమవారం సాయంత్రం ఎస్.సత్యవరప్రసాద్ భౌతిక కాయాన్ని బెంగళూరు నుంచి ఉరవకొండకు తరలించి ఇక్కడ అంత్యక్రియలు నిర్వహించారు. మృతదేహాన్ని మిత్రులు, సన్నిహితులు, తోటి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సందర్శించి నివాళులర్పించి కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## చిన్నారులకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ

- 94 శాతం మంది పిల్లలకు మాత్రలు వేశ్ఞాం

- డాక్టర్ శివానంద, డా.గాయత్రి

**అగళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



పిల్లలకు మాత్రలు వేస్తున్న దృశ్యం

నుళివురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఆల్‌బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం తోపాటు విద్యార్థులకు వేశారు. ఇరిగేపల్లి ఉన్నత పాఠశాలలో డాక్టర్ శివానంద, గాయత్రి పిల్లలకు ఆల్‌బెండజోల్ మాత్రలను ప్రత్యక్షంగా వేశారు. మొత్తం మండలంలో 5,864 మంది ఉంటే ఒక్కరోజే 5,482 మాత్రలను పిల్లలకు వేసినట్లు తెలిపారు. 94 శాతం మంది విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేసినట్లు తెలిపారు. పక్కలో మాగోడు రంగనాథస్వామి జాతర ఉన్నందున ఆరు శాతం వేయలేకపోయామని, విద్యార్థులకు జాతరకు వెళ్లినట్లు తెలిసింది. మిగిలిన విద్యార్థులకు 17వ తేది ఆల్‌బెండజోల్ మాత్రలను వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఆసుపత్రి సిబ్బంది నరసారెడ్డి, మంజుళ, లక్ష్మిదేవి తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ సమస్యలపై కలెక్టర్ కు విన్నపం

**అమరాపురం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఆలదపల్లి గ్రామపంచాయతీలోని ప్రధాన సమస్యలను మడకశిరలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక యందు జిల్లా కలెక్టర్ టిఎన్ చేతన్ కు వినతి సమర్పించినట్లు నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మంజు తారక్, పంచాయతీ టిడిపి కన్వీనర్ యంజారప్ప, సీనియర్ నాయకుడు రామకృష్ణలు తెలిపారు. ఆలదపల్లి పంచాయతీలో ప్రధానంగా డ్రైనేజ్ వ్యవస్థలేని కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కువినతి అందజేశారు.అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామిల దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు వారు తెలిపారు.

## గ్రీవెన్స్ కు అధికారులు డుమ్మా

మండల అధికారులకు ప్రజాసమస్యలు పట్టవా?

**బ్రాహ్మ సముద్రము.ఫిబ్రవరి10 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నందు ప్రతి సోమవారం నిర్వహించే మండల గ్రీవెన్స్ కు అధికారులు మొత్తం డుమ్మా కొట్టారు.మండలం లోని వివిధ గ్రామాల యందు పలురకాల సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కానీ అదికారులకు మాత్రం ఇవేమీ పట్టనట్టు తమ స్వంతపనులు చూసుకుంటూ ఇల్లయందు కాలం గడుపుతున్నారు.తహసీల్దార్ ఛాంబర్ యందు ఒక్క తహసీల్దార్ తప్ప ఇతర అధికారులు కనిపించక పోవడం విశేషం.ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా కలెక్టర్ కర్యాలయిందు.అర్ డి ఓ కార్యాలయం దు గీవెన్స్ సెల్ ఏర్పాటుచేసి ప్రజా సమస్యలు తీర్చమంటే మన అది కారుల కు ఏ పాటి భాధ్యత ఉందో అర్ధం చేసుకోవచ్చు.ఇకనైనా మొద్దు నిద్ర మాని ప్రజా సమస్యలు తీర్చాలని ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు.



గ్రీవెన్స్ లో ఖాళీ కుర్చీలో దృశ్యం

## సమాచార హక్కు చట్టం బోర్డులో బదిలీ అయిన డీఈవో పేరు..!

- నిత్యం చూస్తూ కూడా పట్టించుకోని మండల విద్యాధికారి

**ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



మండల విద్యాధికారి కార్యాలయం గోడకు వేసిన సమాచార హక్కు చట్టం బోర్డులో ఎప్పుడో బదిలో అయిన డీఈవో శామ్యూల్ పేరు ఉన్న దృశ్యం

సమాచార హక్కు చట్టం బోర్డులో ఎప్పుడో బదిలీ అయిన డీఈవో కె.శామ్యూల్ పేరు నేటికీ కనిపిస్తోంది. మండల విద్యాధికారి కార్యాలయం గోడకు ఉన్న బోర్డులో అప్పిలేట్ అధికారిగా ప్రస్తుతం డీఈవోగా ఉన్న అధికారి పేరు ఉండాల్సి ఉండగా ఎప్పుడో బదిలీ అయిన అధికారి పేరు కొనసాగుతోంది. నిత్యం బోర్డును చూస్తూ కూడా పేరును మార్పించకుండా ఎంఈఓ నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారని ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాల నాయకులు వాపోతున్నారు. ఎంఈవో ఇప్పటికైనా బోర్డులో మార్పుల చేయిస్తారో లేదో వేచి చూడాలి.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవం

- విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు అందించిన అధ్యాపకులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న అధ్యాపకులు

మండల పరిధి లోని చిన్నముష్టూరు గ్రామంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె.అశ్రఫ్ అలీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు అల్బెండజోల్ 400 ఎంజీ మాత్రలు అందించారు. 1 నుంచి 19 సంవత్సరాల మధ్య వయసు కల్గిన పిల్లలందరూ తప్పకుండా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వై.సురేష్‌బాబు, సులోచన, ఎస్.అలిహాఫ్ హుస్సేన్, కె.వెంకటేష్‌నాయక్, పి.వి.చైతన్యరెడ్డి, బి.చంద్రమోహన్, వైద్య సిబ్బంది రాఘవేంద్ర, సుంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగులను నివారించి రక్తహీనత నుండి కాపాడటానికే డీ వార్మింగ్

- రాకెట్ల జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వైద్యులు వెంకటేష్‌నాయక్

**ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



విద్యార్థులకు అల్బెండోల్ మాత్రలు వేస్తున్న దృశ్యం

కడుపులో నులి పురుగులను నివారించి విద్యార్థులు రక్తహీనతకు గురి కాకుండా చూడటానికే ప్రభుత్వం డీ వార్మింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్ అన్నారు. సోమవారం నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా రాకెట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలువేసే కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్ మాట్లాడుతూ అల్బెండజోల్ మాత్రలను అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1 నుంచి 19 సంవత్సరాల మధ్య వయసుగల పిల్లలకు వేస్తారన్నారు. పిల్లలు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, ఆరుబయట మల విసర్జన చేయరాదని, చేతులు తరచూ సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, వారానికి ఒకసారి గోళ్లు కత్తిరించుకోవాలని, చెప్పులు ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ, పాఠశాల హెచ్ఎం షకీలా, సైన్సు టీచర్ గంగాభవాని, పీడీ చంద్రశేఖర్, ఎంపీహెచ్ఎస్ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పర లింగమ్మకు నివాళులర్పించిన జడ్పిటిసి ప్రభావతమ్మ

**బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఉప్పర లింగమ్మ (100 సంవత్సరాలు) ఆదివారం అనారోగ్యంతో స్వర్గస్తులైనారు విషయం తెలుసుకున్న జడ్పిటిసి ప్రభావతమ్మ భౌతిక కాయానికి పూలమాలవేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులర్పించిన బ్రహ్మసముద్రం మండల జడ్పిటిసి ప్రభావతమ్మ మాజీ గ్రామ ఉపసర్పంచ్ పరమేశ్వర్ గ్రామ పెద్దలు టిడిపి నాయకులు నివాళులర్పించారు.



భౌతిక కాయానికి పూలమాల వేస్తున్న జడ్పిటిసి దృశ్యం

## గజవాహనంలో ఊరేగిన లక్ష్మీవెంకటేశ్వరస్వామి

**ధర్మవరం, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త**



గజవాహనంలో ఊరేగుతున్న లక్ష్మీవెంకటేశ్వరస్వామి

పట్టణంలోని కొత్తపేటలో శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను సోమవారం కొనసాగుతున్నాయి. ఇందులోభాగంగా విశ్వకేశన ఆరాధన, యాగశాల ప్రవేశం, ద్వారాతోరణ, ధ్వజకుంబపూజ, నిత్యశాంతిమూల మూర్తి, గాయత్రి హోమాలను అర్చకులు నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి గజవాహనంలో ఊరేగించారు. సాయంత్రం స్వామి వారి రథోత్సవాన్ని చేపట్టారు. ఈ ఉత్సవాలలో మైసూరు దత్తపీఠ ఉత్తర పీఠాధిపతి దత్త విజయానంద తీర్థస్వామిజీ పాల్గొని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.

## ముత్యాలమ్మ ఆలయ హుండీ చోరీకేసులో ముగ్గురు నింధితుల అరెస్టు

- వారంలో కేసును చేధించిన రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్

-ఒకబైకు, మూడు సెల్ఫోన్లు, రూ.1,70,712 నగదు స్వాధీనం

**ధర్మవరం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ హేమంత్ కుమార్

రామగిరి మండలం నసనకోట ముత్యాలమ్మ ఆలయ హుండి చోరీ కేసులో ముగ్గురు నింధితులను అరెస్టు చేసినట్టు ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్ తెలిపారు. సోమవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో డీఎస్పీ హేమంత్ కుమార్ అరెస్టు వివరాలను వెల్లడించారు. రామగిరి మండలం ముత్యాలమ్మ ఆలయంలో ఈ నెల 3వతేదీన రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు హుండీని చోరిచేశారు. దీనికి సంబంధించి ఆలయ ఈఓ రామగిరిపోలీసులకు పిర్యాదు చేశారు. దీంతో రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు డీఎస్పీ పర్యవేక్షణలో రామగిరి సీఐ శ్రీదర్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేశారు. ఆలయంలో ఫింగర్ ప్రింటింగ్ స్క్వాడ్, డాగ్స్క్వాడ్ సహాయంతో కేసును పరిశీలించారు. సీసీపుటేజీ సేకరించి సాంకేతిక ఆధారాలను విశ్లేసించి ఫోరెన్సిక్, ఇంటెలిజెన్సు సమాచారం సేకరించారన్నారు. దీంతో కర్నాటకసరిహద్దు వద్ద నింధితులు ఉన్నట్టు సమాచారం రావడంతో రామగిరి ఎస్ఐ సుధాకర్యాదవ్, సిబ్బంది ఎంసీపల్లి క్రాస్ వద్ద ముగ్గురు దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి ఒక బైకు, మూడు సెల్ఫోన్లు,రూ.1,70,712 నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నింధితులను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచగా జడ్జీ రిమాండుకు ఆదేశించినట్టుడీఎస్పీ తెలిపారు. ఈకేసును వారంరోజుల్లో చేధించిన రామగిరి సీఐశ్రీదర్, ఎస్ఐసుధాకర్యాదవ్,సిబ్బందిని జిల్లాఎస్పీ వి.రత్న అభినందించారు.

## 17న 'మన ఆస్తిని మనమే కాపాడుకుందాం..కంచె వేసుకుందాం'

- అధికారులకు వినతిపత్రాలు అందించిన గాంధీ హరిజన హాస్టల్ కమిటీ

**ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



యుపీఎస్ సీఐ బి.మహానందికు వినతిపత్రం అందిస్తున్న గాంధీ హరిజన హాస్టల్ కమిటీ సభ్యులు

ఈనెల 17న 'మన ఆస్తిని మనమే కాపాడుకుందాం.. కంచె వేసుకుందాం' రండి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హరిజన హాస్టల్ కమిటీ తెలిపింది. కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలు సోమవారం పట్టణం లోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో విడుదల చేసిన అనంతరం వారు యుపీఎస్ సీఐ మహానంది, డిప్యూటీ తహశీల్దార్ భోగనగౌడ్‌కు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాట్లాడుతూ 17న హరిజన హాస్టల్ స్థలాన్ని పరిశీలించి హద్దులను నిర్ణయించి కంచె వేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో ఎవరికైనా అభ్యంతరాలుంటే సంబంధించిన డాక్యుమెంట్లను తహశీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలన్నారు. కార్యక్రమానికి మూడు మండలాలకు చెందిన హరిజనులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ కమిటీ సభ్యులు పాల్తూరు ఆనందరాజు, మీనుగ గోపాల్, ముష్టూరు ఎర్రిస్వామి, ఆంజినేయులు, మీనుగ రామాంజినేయులు, కొనకొండ్ల చిన్న ఆంజినేయులు, తొండం చంద్రశేఖర్, మోపిడి వన్నూరుస్వామి, సింగాడి వీరప్ప, ఆమిద్యాల నారాయణస్వామి, లత్తవరం చంద్రశేఖర్, ఉరవకొండ అంజి, పెద్దన్న, రాగులపాడు రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు ఒక గుర్తింపు (ఐడి) ఏఓ సరిత

**బ్రహ్మసముద్రం.ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా ఉన్నప్రతి రైతు 14అంకెల విశిష్ట సంఖ్యతో నమోదు చేయించుకోవాలిమండల వ్యవసాయ అధికారి సరిత మండల వ్యాప్తంగా సొంత పొలం ఉన్న ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం 14అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడి) ఆధార్ కార్డు తరహాలో అందిస్తుందని, రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రం వద్ద సిబ్బందిని సంప్రదించి నమోదు చేయించుకోవాలని బ్రహ్మ సముద్రం మండల వ్యవసాయ అధికారి సరిత తెలిపారు. సోమవారం వ్యవసాయ అధికారి ఒక ప్రకటన విడుదల చేస్తూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 14 అంకెలప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య అందించనుందని సూచించారు. సొంత భూమి కలిగిన రైతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలు, విత్తన రాయితీలు పొందాలంటే రైతు విశిష్ట సంఖ్య (ఐడి)తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, విత్తన, ఎరువుల రాయితీలు, పంటల బీమా, కనీస ప్రభుత్వ మద్దతు ధర, పంటల రుణాలు వివిధ రకాల వ్యవసాయ ప్రయోజనాలు సహకారం కావాలంటే భవిష్యత్తులో సొంత పొలం ఉన్న ప్రతి రైతుకు 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య అవసరమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని గుర్తు చేశారు. రైతు విశిష్ట సంఖ్య నమోదుకు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ లేదా 1బి, ఆధార్ జిరాక్స్, ఆధార్ నెంబర్ కు లింక్ అయిన మొబైల్ను రైతు సేవా కేంద్రానికి తీసుకెళ్లి సిబ్బంది నుంచి ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందే అవకాశం ఉందని రైతులకు మండల వ్యవసాయ అధికారి సరిత తెలియ చేశారు.

## సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ సమీక్ష



సమావేశ దృశ్యం

**అమరాపురం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని హేమావతి ఇంజరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామిలు సోమవారం పిలుపునిచ్చారు . అతిథి గృహం నందు అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు గ్రామ పెద్దల సమక్షంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా త్రాగునీరు మరుగుదొడ్లు ఏర్పాటు మరియు గుంతల మయంగా ఉన్న రోడ్ల మరమ్మతు, రవాణా సౌకర్యం, పోలీస్ శాఖ వారిచే బందోబస్తు ఏర్పాటు విద్యుత్ సప్లై వైద్య ఆరోగ్య శాఖ వారిచే ప్రజలకు వైద్య సేవలు తదితర కార్యక్రమాలపై చర్చించి ప్రతి అధికారులు బ్రహ్మోత్సవాలను వ విజయవంతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గతంలో లాగా కాకుండా బ్రహ్మోత్సవాలను చాలా సౌకర్యవంతంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కాకుండా ఏర్పాటు చేయాలని వారు కోరారు. హేమావతిని దత్తతగా తీసుకున్నందుకు బ్రహ్మోత్సవాలు అనంతరం జిల్లా స్థాయి అధికారుల చే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధి పై కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శాఖల అధికారుల ద్వారా ఏర్పాట్లు పట్ల చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, అధికారులు డిఎం మండే హెచ్ ఓ మంజువాణి, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ మనునాయక్, ఆర్ అండ్ బి డిఈ ఏపిడి లక్ష్మీనారాయణ, హసిల్దార్ లక్ష్మీనరసింహ, ఎంపీడీవో రామారావు, ఏపీవో జగదీష్ ,ట్రాన్స్కొ ఎఇ సిద్దేశ్వర, ఆర్డబ్ల్యూ ఎస్ హరి, ఆర్ అండ్ బి ఏ ఈ నరసింహమూర్తి, డాక్టర్ భార్గవ్, ఉమాపతి, గ్రామ కార్యదర్శి నరేష్ బాబు, సీఐ రాజకుమార్, ఎస్సై ఇషాక్ బాషా, డిపి మండల కన్వీనర్ గణేష్ మాజీ జెడ్పిటిసి నరసింహా మూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి ,టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నవీన్ కుమార్, తెలుగుతో ఉపాధ్యక్షుడు కేఎన్ఎం శివకుమార్, మారుతి ప్రసాద్, దాదా పీర్ ,సీనియర్ నాయకులు కుమార్ స్వామి, ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ ,తిప్పజ్జ, మాజీ ఎంపిటిసి శివకుమార్, ఎంపిటిసి ఓంకార్ స్వామి, క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణమూర్తి ,శ్రీనివాస్, దయానంద్ ,రామచంద్రప్ప, శివన్న ,తిప్పేస్వామి, మాజీ సర్పంచ్ హనుమంతరాయ, ఈరన్న, దయానంద్, ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్లు గౌడ రంగప్ప, చంద్ర జనసేన నాయకులు మండల ఉపాధ్యక్షుడు అనిల్, నాగరాజు, హనుమంతరాయ ,శివకుమార్, గునిహళ్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో షెడ్డు కొరకు వితరణ !

**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి10 ప్రభాతవార్త**



కాశీ విశ్వనాథుని కి పూజలు నిర్వహిస్తున్న దాతలు

పట్టణంలోని చెరువు వీధిలో గల శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవాలయం నందు ఉత్తర భాగమున షెడ్డు నిర్మాణం కొరకు దాత సహాయం అందజేశారని ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ కైప ద్వారకనాథ్ శర్మ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణానికి చెందిన కీర్తిశేషులు నిమ్మ నారాయణమ్మ, ఈశ్వరప్ప జ్ఞాపకార్థం వీరి కుమారుడు నిమ్మ చంద్రశేఖర్, కోడలు శ్రీ మతి నాగమణి, మనవడు వినయ్ సాయి సహకారంతో షెడ్డు నిర్మాణం చేశారు. దాదాపు రూ.2.60 వేలు షెడ్ నిర్మాణం కొరకు ఖర్చు అయిందన్నారు. దేవాలయానికి వచ్చే శివ స్వాములు, భక్తులు ఎండ తీవ్రతకి ఇబ్బందులు గురవుతున్నారు అని చెప్పడంతో నిమ్మచంద్రశేఖర్ షెడ్డు ఏర్పాటుకు సాహకరించారన్నారు. అనంతరం నిమ్మ చంద్ర శేఖర్ కుమారుడు విజయసాయి పుట్టినరోజు సందర్భంగా దేవాలయంలో పూజలు నిర్వహించారు. వినయ్ సాయిని ద్వారకా శర్మ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు.

## వైద్యశాఖ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం

- వైద్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాత్రలు పంపిణీ

**గోరంట్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



మాత్రలు పంపిణీ చేస్తున్న అధికారులు

మండలంలోని పలు విద్యాసంస్థలు, కళాశాలల్లో విద్యార్థులకు నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఉచితంగా మండల వైద్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంతో పాటు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడి సెంటర్లు, కస్తూరిబా స్కూళ్లలో మండల వైద్యాధికారులు మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలను మండల ఎంపిడిఒ నరేంద్రకుమార్, తహశీల్దార్ మారుతిప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి గోపాల్ పర్యవేక్షించినట్లు తెలిపారు. వైద్యాధికారి డాక్టర్ శృతి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తరుపున పంపిణీ చేస్తున్న మాత్రలు కడుపులో నులిపురుగుల నివారణ, జ్ఞాపకశక్తి పెరుగుదల, రక్తహీనత, కడుపునొప్పి నివారణ, వంటి వాటి నివారణకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కార్యాలయం అధికారి నాగరాజు, ఆరోగ్య విస్తరణ అధికారి రమణ, భాగ్యలక్ష్మి, రంగనాథ్, గాయత్రి, సువర్ణ, గంగమ్మ, రేష్మ, మనోహరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌కెడి డిగ్రీ కళాశాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**గోరంట్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్

గోరంట్లలోని శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్స్ విజయలక్ష్మి, భక్తవత్సలం ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎస్ఎస్‌పిఐలు ఆజాద్, రఘునాథరెడ్డి, బాలమోహన్, కళాశాల అధ్యాపకులు ఆర్షియా, సుహాసిని, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

